# రవికె vs బంగీ


చేగొండి రామజోగయ్య

ఒకళ్లనొకళ్లు కసిగా చూసుకుంటూ, ఉక్రోషంగా ముక్కుపుటాలెగరేస్తూ, కోపంగా పిడికిళ్లు బిగించుకొంటూ తన టేబిల్ కిరువైపులా పందెం కోళ్లలా, నిలబడి వున్న రవి, గీతలను 'మళ్లీ ఏమొచ్చిందర్రా' అన్నట్టు విసుగ్గా చూసారు ప్రిన్సిపాల్ సార్- ఆయనకెదురుగా కూర్చుని ఉన్న వైస్ ప్రిన్సిపాల్ గారు - ''ఇదెప్పుడూ ఉండే భాగోతమే కదా, మీరేమీ గాబరాపడకండి'' అన్నట్టు భుజాలెగరేస్తూ పెదాల మధ్య నాలిక చప్పరించారు.

''ఈసారి మీరు ఏక్షన్ తీస్కోపోతే, నేనూర్కోను సార్! నేనే కాదు, మా గర్ల్ స్టూడెంట్సంతా ఏకమై ఎదురుతిరుగుతాం!'' ముందుగా అంది ఫైనల్ ఇయర్ స్టూడెంట్ మునిసిపల్ చైర్మన్‌గారి గారాల పట్టి గీత-

''ఔను సార్! ఏక్షన్ తీసుకొని తీరాలి మీరు- ఆడది ఇలా బరితెగించిపోతుంటే ఊర్కోడానికి మా మగ స్టూడెంట్లలో ఒక్కడు కూడా సిద్ధంగా లేడు సార్'' వెంటనే అరిచాడు మరో ఫైనలియర్ స్టూడెంట్ స్థానిక ఎమ్మెల్యే గారి ముద్దుల మేనల్లుడు రవి-

మున్సిపల్ చైర్మన్‌గారు, ఎమ్మెల్యేగారు రాజకీయంగాను, ఇతరత్రాను ఎంతో సఖ్యతగా ఉంటూంటే వాళ్ల వారసులు - రవి, గీత రోజుకో సారైనా పోట్లాడుకొంటూ ఉప్పూ, నిప్పులా



ఎందుకుంటారో ఎవరికీ అర్థం కాదు!

''ఆడదెయ్యాలకి అలుసిస్తే...'' ఇంకా ఏదో అనబోతుంటే వెంటనే 'గయ్' మని లేచింది గీత-

'' ఏయ్! మాటలు సరిగా రానీయ్.... లేకపోతే రవికె చింపేస్తాన్....'' చున్నీ బిగించుకొంటూ అరిచింది-

''ఆ! అలాగేం... నేను లుంగీ ఉతికిపారేస్తాన్...'' సమ ఉజ్జీగా అభినయించాడు రవి...

''నీ మొహం! పనసకాయ తొక్కనయం...''

''నీ మొహం- సగం ఉడికిన చిలగడదుంప-''

''నోర్మూసుకోరా, కోతిమూతి రవికే-''

''నువ్వే మూస్కోవే- చుప్పనాతి లుంగీ-''

రవికె ఏమిటో, లుంగీ ఏమిటో అర్థం చేసుకోలేకపోయిన ప్రిన్సిపాల్ గారు ఇద్దరికీ సర్ది చెబుదామనుకొనేలోగానే ప్రత్యర్థులమధ్యన ఇన్ని మాటల తూటాలు పేలిపోయాయి. పరిస్థితి విషమించుతోందని అర్థమైన ప్రిన్సిపాలుగారు ఇక తన పెద్దరికం నిలబెట్టుకోవాలని నిర్ణయించుకొని -''సైలెన్స్ ఇద్దరూ నోర్మూయండి! మీరిలా కల్లుతాగిన కోతుల్లాగా కొట్లాడుకొంటుంటే మధ్యన మేమెందుకు?-'' అని అరిచి అలవాటుగా బెల్ కొట్టబోయి, తన అరిచేతిని పిన్ కుషన్‌మీద బాది 'కుయ్యో'మని ఇంకా గట్టిగా అరిచారు. అరిచేతి మీద ఊదుకొంటూ- తనే సైలెన్సైపోయారు కాసేపు-

''ఆ! జాగ్రత్త మాస్టారూ! అరిటాకు లాంటి మీ చేతికి ముప్పు తేవద్దండి- అరిచి బీపీ పెంచుకోవద్దండి! వీళ్లిద్దరి గొడవలు ఎప్పుడూ ఉండేవే కదా- కొత్తేముంది- నేను కనుక్కొంటాను లెండి... మీరుండండి..'' తన పెద్దరికం చూపించుకొందామన్న దురదతో రంగంలోకి దిగాడు వైస్ ప్రిన్సిపాల్‌గారు....

''ఆ... ఏమిటీ గొడవ... రవికె ఏమిటి... లుంగీ ఏమిటి... విషయం సరిగ్గా చెప్పేడవండి... ఊ... లేడీస్ ఫస్ట్!...

థాంక్యూసార్- మరేమో ఈ కుర్రాడిపేరు....

''ఏయ్ నేను కుర్రాణ్ణి కాదు...'' రోషంగా గీత చెప్తున్నదానికి అడ్డం వచ్చాడు రవి.

''నువ్వాగవోయ్.... నూనూగుమీసాలవాడివైనా చదువుపూర్తి కానంతవరకు కుర్రాడివేలే... నువ్వు చెప్పమ్మా....''

''అయ్- ఈ కుర్రాడిపేరు ... రవి - కదాండీ.... ఇంటిపేరు కల్లూరి... కె ఫర్ కల్లూరి... రవి.కె.... కలిపి చదివితే 'రవికె' కదాండీ... అందుకే ఆడపిల్లలమంతా 'రవికె' అని ముద్దుగా పిలుస్తున్నామండి... తప్పాండీ....'' గోముగా అడిగింది గీత.

''మరైతే లుంబాల గీతను 'లుంగీ' అని పిలుస్తూంటే ఈవిడికి ఉక్రోషం ఎందుకండీ?'' వెంటనే అందుకొన్నాడు రవి.

''ఛీ! నాలాంటి ముగ్ధ మనోహరమైన ఆడపిల్లకు లుంగీ అనే ముతకపేరేం నప్పుతుందండీ... లుంగీ ఏంటి అసహ్యంగా...''

''చక్కగా నప్పింది... లుంబాల గీతని యల్‌గీత... పీత అని పిలిస్తే ఏం బాగుంటుంది... లుంగీ అంటేనే బాగా నప్పింది. కాని రవికె పేరు ఏమాత్రం నప్పలేదు. రవి... సంస్కృత పదం. కె... ఇంగ్లీషు అక్షరం... రెండూ కలిస్తే దుస్సమాసం కదాండీ... '' సిన్సియర్‌గా అడిగేడు రవి-

''గాడిద గుడ్డులా వుంది వితండవాదం....ఆడలేక మద్దెల ఓడన్నట్లుంది...''

''ఏయ్ ... ఆగింక...''

''ఓయ్... తగ్గింక...''

అప్పటికి పిన్నులు గుచ్చుకొన్న అరచేతిని రుద్దుకోవటం పూర్తిచేసిన ప్రిన్సిపాల్‌గారు, వైస్‌గారిమీద ఆధిపత్యం నిలుపుకోవాలన్న సత్యం గుర్తుకువచ్చి ఏదో చెప్పబోతున్నాయన్ని వారించి తనే రంగంలోకి దిగాడు.

''ఏయ్... ఇద్దరూ తగ్గండి... భారత రాజ్యాంగం, పౌరులందరికీ వాక్స్వాతంత్ర్యం ప్రసాదించింది. గీత, రవిని అదే రవి కల్లూరిని రవికె అని పిలవటం, అలాగే రవి, లుంబాల గీతను 'లుంగీ' అని పిలవటం వాళ్లిష్టం... పలకటం పలకకపోవటం కూడా వాళ్లిష్టమే... తనకిష్టంలేని పేరుతో పిలిచినప్పుడు పలుకకపోవడమే తగినమందు... అసలు నన్నడిగితే స్పోర్టివ్‌గా తీసుకొని చిరునవ్వుతో పలకాలి ఎవరెలాపిలిచినా... సరదాపేర్లతో పిలిచినప్పుడు సరదాగానే తీసుకొంటే ఏ సమస్యా ఉండదు- ఈ మాత్రం దానికి ఇంత యుద్ధం చేసుకోవాలా మీ ఇద్దరూ... నీ కిష్టం లేని పేరుతో ఎవరన్నా పిలిస్తే నన్ను కాదన్నట్లుగా ముఖం తిప్పుకొని వెళ్లిపోతే, అవతలి వాడు నోరు నెప్పిపెట్టి ఊరుకొంటాడు... అంతేగాని ఉక్రోషం పడిపోతే ఇంకా ఏడిపించడానికి వాడికే కాదు అందరికీ ఛాన్సిచ్చినట్లవుతుంది-

... ఊ.. ఇదే నా తీర్పు. ఇద్దరూ పోండిక... ఫైనల్ ఎగ్జామ్స్ దగ్గరపడుతున్నాయి. బాగా చదువుకోండి... వెళ్లండిక... '' తన జడ్జిమెంటుకి తనే మురిసిపోతూ హాస్యం మూడ్‌లోకి వచ్చేసిన ప్రిన్సిపాల్‌గారూ... వెళ్లమ్మా లుంగీ... నువ్వు వెళ్లవయ్యా రవికె... వెళ్లు'' అంటూ గట్టిగా నవ్వసాగేరు.

''అంతేనా ...'' అన్నట్టు రవి గీతలిద్దరూ తీవ్రంగా చూసినా...




## గల్లీల్లో ఎక్స్‌ట్రా ఇన్నింగ్స్

ఏడాదిన్నర క్రితం భుజం మీద సన్నటి నూడ్‌స్ట్రాప్స్‌తో ఎక్స్‌ట్రా ఇన్నింగ్స్‌లో కనిపించిన మందిరా బేడి ఇప్పుడు గల్లీల్లో క్రికెట్ ఆడుతోంది. గత ఏడాది ఫిబ్రవరిలో జరిగిన ప్రపంచకప్ క్రికెట్ సందర్భంగా సోనీమాక్స్ చానెల్ వారు 'ఎక్స్‌ట్రా ఇన్నింగ్స్' పేరుతో ఓ ప్రోగ్రామ్ చేశారు. ఇందులో మందిరా ప్రధాన ఆకర్షణ. సెక్సీగా నవ్విస్తూ కవ్విస్తూ యువకులను ఊరిస్తూ కనిపించే ఈ సొట్టబుగ్గల సుందరి గల్లీల్లో క్రికెట్ అంటూ ఇప్పుడు అమ్మాయిల్లో క్రికెట్ వేడి పుట్టిస్తోంది. గల్లీ క్రికెట్ పేరుతో హైదరాబాద్‌కొచ్చిన మందిర అమ్మాయిలకు క్రికెట్ నేర్పినా... ఆమె చుట్టూ మాత్రం అబ్బాయిలు చేరి ఎంజాయ్ చేశారు. మందిర కోచ్‌గానూ.. అమ్మాయిలు ప్లేయర్స్‌గానూ.. అబ్బాయిలు ఆడియన్సుగానూ జరిగిందీ గల్లీ క్రికెట్ అంతా. హైదరాబాద్ వంతు అయిపోయింది, ఇక బెంగుళూరు గల్లీకి బయలుదేరుతోంది ఈ క్రికెట్ మాటకారి.

నదురూ బెదురూ లేకుండా, ''అంతే'' అన్నట్లు నిశ్చయంగా తలూపేరు.

తోకముడుచుకొన్న పిల్లుల్లా అయిపోయి తలలువంచుకొని బయటికి దీనంగా పోతారనుకొన్న వాళ్లు అలా ఏం చేయకుండా ఒకళ్ల ముఖంలోకి ఒకళ్లు నవ్వుకొంటూ చూసుకొంటూ, విజయోత్సాహానికి చిహ్నంగా బొటనవేలు పైకెత్తి ఆడిస్తూ హుషారుగా బయటికి వెళ్తుంటే చూసిన ప్రిన్సిపాల్ గారికి వైస్ గారికీ కూడా అందులో ఏదో మర్మముందేమోనన్న ఆందోళన కలుగకపోలేదు. ఒకరి మొహం ఒకరు చూసుకొంటూ మౌనంగా ఉండిపోయేరు చాలాసేపు! కాని వాళ్ల ధోరణికి భాష్యం చెప్పుకోలేకపోయేరు ఎంత బుర్రబద్దలు కొట్టుకొన్నా!

అయితే సాయంత్రానికల్లా చిక్కుముడి విడిపోయింది! లాంగ్ బెల్ కావడానికి కొంతసేపు ముందు, విద్యార్థులు చకచకా అన్ని నోటీసు బోర్డులలోను, అన్ని తరగతి గదుల గుమ్మాలముందూ అంటించిన కంప్యూటర్ ప్రింటౌటు ప్రతి ఒక్కటి తెచ్చి ప్రిన్సిపాలుగారి కందించాడు జమేదార్ వెంకయ్య–

ఆ ప్రింటౌటులో ఇలా ఉంది....

విద్యార్థి లోకానికి నమస్తే– ఈ ఏడు తెలుగు అభివృద్ధి సంవత్సరంగా ప్రకటించిన సంగతి మీకు తెలుసు– దీనికి మనవంతు ప్రోత్సాహం మనం కూడా ఇవ్వాలి– చాలా మంది ప్రముఖులకు వారి పూర్తి పేర్ల కన్న పొడి పొడి అక్షరాల హ్రస్వనామాలే స్థిరనామాలుగా చలామణి అయిన సంగతి మీకు తెలుసు. ఉదాహరణకు గాంధీజీ ప్రియమిత్రుడు చక్రవర్తి రాజగోపాలాచారిని సి. ఆర్ అనే ఎక్కువగా పిలిచేవారు. అలాగే వై.యస్, డీ.యస్, కే.సీ.ఆర్, ఎమ్ ఎస్సార్ అని పొడిపొడిగా పిలుచుకొంటున్నాం కదా– శ్రీరంగం శ్రీనివాసరావుని శ్రీశ్రీ అని పిలిచిన మాదిరి తెలుగు ప్రముఖులను తెలుగులోనే పొడి అక్షరాలతో పిలవటం సమంజసంగా వుంటుంది. మన ప్రిన్సిపాల్‌గారు కూడా పొడి అక్షరాలతో పిలవటం రాజ్యాంగబద్ధమైన హక్కు అని వాక్రుచ్చారు– కాబట్టి మన ప్రిన్సిపాల్‌గారిని ఇతర అధ్యాపక శ్రేష్ఠులను ఈ క్రింద చూపిన విధంగా పొడి అక్షరాలతో ప్రేమగా పిలవటం, మనం వారికీయదగిన గురుదక్షిణ అని సవినయంగా మనవి చేసుకొంటున్నాం– అంతేకాదు తేనెలూరు తెలుగు భాషను గౌరవించటం కూడా అవుతుందని విన్నవిస్తున్నాం.

| క్ర.సం. | పూర్తిపేరు | హ్రస్వనామం |
| --- | --- | --- |
| 1. | శ్రీ కోటి తిరుపతి (ప్రిన్సిపాల్) | కోతి |
| 2. | శ్రీ గోల చిదంబరం (వైస్ ప్రిన్సిపాల్) | గోచి |
| 3. | శ్రీ కల్లూరి సిద్ధాంతి (మేథ్స్ లెక్చరర్) | కసి |
| 4. | శ్రీ కుర్రా రుద్ర పురుషోత్తం (కెమిస్ట్రీ) | కురుపు |
| 5. | శ్రీ కంబాల పురుషోత్తం (ఫిజిక్స్) | కంపు |
| 6. | శ్రీ జంపని తిరుమల కనకయ్య (తెలుగు) | జంతిక |
| 7. | శ్రీ పాకాల చిన్నయ్య (ఇంగ్లీషు లెక్చరర్) | పాచి |
| 8. | శ్రీమతి కానూరి కిరణ్మయి (తెలుగు లెక్చరర్) | కాకి |
| 9. | శ్రీమతి చూకూరి పద్మ (కెమిస్ట్రీ లెక్చరర్) | చేప |
| 10. | శ్రీమతి కోలా కనకం ( '' ) | కోక |

గమనిక:– సప్లిమెంటరీ జాబితా త్వరలో ఇవ్వబడును. జై మనకాలేజీ... జైజై మన తెలుగుకీ...

తెలుగు వాళ్లమంతా తెలుగులో మాట్లాడుకొందాం. తెలుగు పేర్లతో పిలుచుకొందాం.

ఇట్లు,

ఫలానా కాలేజీ విద్యార్థి బృందం.

ఈ లిస్టును చదివిన ప్రిన్సిపాల్‌గారికి ఏం చేయాలో పాలుపోలేదు. 'రవి గీత లిద్దరూ కలిసి ఎంత నాటకమాడేరు' అని పళ్లు కొరుక్కున్నారు. అంతలోనే ట్యూబులైటు వెలిగి కాలేజీలో ఎక్కడెక్కడ అంటించారో జాగ్రత్తగా చూసి ఈ ప్రింటౌట్లను చింపేయమని సిబ్బందికి పురమాయించారు. రేపు రవి గీతలను ఇతర విద్యార్థి నాయకులను పిలిచి బతిమాలో, బామాలో విషయం సర్దుబాటు చేసుకొందామని అనుకొని భారంగా ఆలోచించుకొంటూ ఇంటి దారి పట్టారు ప్రిన్సిపాలుగారు, ఇతర లెక్చరర్లూను–

కాని యువశక్తిది జెట్‌స్పీడని వాళ్లకప్పుడు అర్థంకాలేదు!!

మర్నాడు కాలేజీ టైముకు ముందే లెక్చరర్లు వచ్చేసి అమాంతం ప్రిన్సిపాలుగారి గదిలో సమావేశమయ్యారు.

''అయ్యా మన వాళ్లు మనకు పెట్టిన పేర్లు... అదే నా బొంద హ్రస్వనామాలంటున్నారే, అవి బాగా ప్రచారమైపోయాయి. నిన్న సాయంత్రం టెన్నిస్ ఆడిన తర్వాత ఇంటికి వెళ్లేసరికి న్యూస్‌పేపర్ బోయ్ బిల్ ఇంట్లో ఇచ్చేసిపోయాడు. బిల్లిచ్చినందుక్కాదండి నా బొంద– బిల్లు మీద ''గోచి''గారు, వైస్ ప్రిన్సిపాల్ ఫలానా కాలేజీ అని వ్రాసేడండి వెధవ... అని వాపోయేడు గోల చిదంబరం.

''నాకు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వాళ్లు జనరల్ బాడీ నోటీస్ ''కురుపు'' అన్న పేరు మీద పంపేరండీ– నేను రెండు సంవత్సరాలుగా సభ్యత్వ రుసుము కట్టడం లేదని కోపం కాబోలు'' అని కుర్రా రుద్రపురుషోత్తంగారు గద్గద స్వరంతో పలికేడు.

''వెధవ నా కొచ్చిన నోటీసు మీద 'జంతిక' అని స్పష్టంగా ఏడిచేరండి'' అంటూ దాదాపుగా ఏడిచేసారు జంపని తిరుమల కనకయ్య మేష్టారు. కంబాల పురుషోత్తంగారికి కూడా అలాంటిదేదో జరిగిందని ఆయన చెప్పకపోయినా ఆయన ముఖం చూస్తేనే అర్థమవుతోంది.

''ఇక్కడ ఎంతమంది వెధవలు నన్నెలాపిలిచినా లెక్క చేయనండి– కాని పొద్దున్నే పక్క జిల్లాల్లో ఉండే మాతోటి కోడలు పనిమాలా ఫోను చేసి ''ఏంటక్కా మీ కాలేజీవాళ్లు నీకు ''కాకి'' అని పేరుపెట్టారంట కదా– వెధవది, బాధపడకు'' అని పరామర్శించిందండి'' అని చెప్తూ నిజంగానే ఏడిచేసింది కానూరి కిరణ్మయి– ఆమె కొంచెం నల్లగానే ఉంటుంది. కొంత తెల్లగా ఉండే తోటి కోడలి పరామర్శని తట్టుకోలేకపోయింది మరి. పాకాల చిన్నయ్యగారు ఇంకా రానందున ఆయన కెలాంటి అనుభవమయిందో తెలియలేదుగాని, మొత్తానికి లెక్చరర్లందరిపేర్లు – అవే విద్యార్థులు పెట్టిన హ్రస్వనామాలు. పట్టణ వాసులందరికి తెలిసిపోయాయని, బాగా ప్రచారంలోకి వచ్చేసాయని ప్రిన్సిపాలుగారికి లెక్చరర్లందరికీ అర్థమైపోయింది. తమ పరువు ఎలా కాపాడుకోవాలో మాత్రం అర్థం కాలేదు. అందరి నోళ్లలోను ఈ పిచ్చిపేర్లు స్థిరపడి పోకుండా ఉండాలంటే ఏం చేయాలో అసలే అర్థం కాలేదు!

మాతోటి కోడలు పనిమాలా ఫోను చేసి ''ఏంటక్కా మీ కాలేజీవాళ్లు నీకు ''కాకి'' అని పేరుపెట్టారంట కదా– వెధవది, బాధపడకు'' అని పరామర్శించిందండి'' అని చెప్తూ నిజంగానే ఏడిచేసింది కానూరి కిరణ్మయి– ఆమె కొంచెం నల్లగానే ఉంటుంది. కొంత తెల్లగా ఉండే తోటి కోడలి పరామర్శని తట్టుకోలేకపోయింది మరి.

ఆరోజే యూనివర్శిటీ సెలక్షన్ బోర్డువారు తనని ఈ కాలేజీలో లెక్చరర్‌గా నియమిస్తూ ఇచ్చిన ఆర్డరు పట్టుకొని సర్వీసులో జాయిన్ అవుదామని వచ్చిన ఒకాయన ఇక్కడ సంగతంతా చూసి ఆర్డరు కాపీని ఉండచుట్టి పారేసి ఎవర్నీ కలవకుండా తిరుగుప్రయాణమై వెళ్లిపోయేడు. ఈ కాలేజీలో ఉద్యోగం లేకపోతే పోయే! ఏదో 'డీయస్సీ' పరీక్ష రాసి ఇంకేదో చిన్న పల్లెటూర్లో బడిపంతులుగా పనిచేయటం మేలు దీనికన్న అని నిశ్చయించుకొన్నాడు. అంతేగాని ఈ కాలేజీలో చేరి అందరితో ''పంది'' అనిపించుకోవడానికి మాత్రం ఇష్టపడలేదు. ఇంతకీ ఆయనపేరు పంతుల దివ్యసాగర్!! కొంచెం లావుగా కూడా వుంటాడు!!

అంతా భయపడినట్లుగానే ఈ కాలేజీ బోధనాసిబ్బందికి విద్యార్థులు సరదాపడి పెట్టిన పొడక్షరాల పేర్లు స్థిరనామాలైపోయాయి అందరి నోళ్లలో నాని నాని. ఇంతలో ఫైనల్ ఎగ్జామ్స్ అయిపోయాయి. వేసవి సెలవుల్లో అందరితో బాటు, కాలేజీ ప్రిన్సిపాల్ గారికి ఇతర ఉపాధ్యాయులకు పెళ్లి పత్రిక అందింది–

ఆ శుభలేఖలో సరదాగా... లుంగీ వెడ్సు రవికె, అని లుంగీతో రవికె పరిణయ ం అని ముద్రించారు రెండు భాషలలోనూ...

అయితే కవర్ల మీద చిరునామాల్లో ప్రిన్సిపాల్, ఇతర లెక్చరర్ల అసలు పేర్లు మాత్రమే వ్రాయించి తమ గురుభక్తి చాటుకొన్నారు వధూవరులు, గీత రవిద్వయం....

★